మేడ్చల్‌లో ఫుట్‌బాల్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

మేడ్చల్‌లో క్రికెట్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు స్పందన

- ఆసక్తి చూపుతున్న తల్లిదండ్రులు
- విద్యార్థులను సెల్‌ఫోన్‌కు దూరం చేసేందుకు యత్నం

మేడ్చల్, మే 14: తల్లిదండ్రుల్లో మార్పు వస్తున్నది. తమ పిల్లలకు పట్టిన సెల్ దెయ్యాన్ని వదిలించే ప్రయత్నాలను చేస్తున్నారు. కరోనా తర్వాత ఆన్‌లైన్ క్లాస్‌లతో సెల్ వాడకం పెరిగిపోవడంతో విద్యార్థులు బానిసలుగా మారిపోయారు. చదువు కంటే కూడా ఆన్‌లైన్ గేమ్స్, రీల్స్ చూడటానికి ఎక్కువ వినియోగిస్తున్నారు. చిన్నారులు కొంత మంది అయితే సెల్‌లో బొమ్మ కన్పించనిదే ముద్ద నోట్లో పెట్టుకోవడం లేదు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు సెల్‌కు తమ పిల్లలను దూరం చేసే ప్రయత్నంలో భాగంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలపై దృష్టి సారిస్తున్నారు. వేసవిలో అయితే క్రీడా శిబిరాల్లో చేరే సంఖ్య మరింత పెరిగింది.

ఖర్చు వెనుకాడకుండా...

తమ పిల్లలకు వివిధ క్రీడల్లో శిక్షణనిచ్చేందుకు ఖర్చుకు వెనుకాడటం లేదు. స్విమ్మింగ్, క్రికెట్, బాస్కెట్ బాల్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్ తదితర క్రీడల్లో శిక్షణ ఇప్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఆయా క్రీడల్లో శిక్షణ పొందాలంటే నెలకు ఇచ్చే రుసుం దాదాపు రూ.2వేల నుంచి రూ.2500 వరకు ఉంటుంది. అదనగా క్రీడలకు అవసరమైన డ్రెస్, షూస్ తదితర సామగ్రిని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అయినా ఏ మాత్రం వెనుకాడటం లేదు. క్రీడల ద్వారా విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా కావడమే కాకుండా శారీరక, మానసిక ధృఢత్వం సాధ్యమని నిపుణులు చెపుతున్నారు.

కబడ్డీలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులు

వేసవిలో క్రీడలకు పెరిగిన డిమాండ్

వేసవిలో క్రీడలకు మరింత డిమాండ్ పెరిగింది. పాఠశాలకు వెళితే ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలో ఆ తర్వాత ట్యూషన్స్, హోం వర్క్‌తో తీరిక లేకుండా ఉంటారు. వేసవి సెలవులు వస్తే ఖాళీగా ఉంటే టీవీలు, సెల్‌ఫోన్ చూస్తూ కాలం గడుపుతారు. కొంత మంది విద్యార్థులు ఆన్‌లైన్ గేమ్‌లతో తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో నుంచి లక్షలాది రూపాయలు మాయం చేసిన సంఘటన ఎన్నో ఉన్నాయి. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడా శిబిరాలకు పంపిస్తున్నారు. మే నెల మొదటి వారంలో 160 మంది విద్యార్థులకు శిక్షణకు కోసం వచ్చారని క్రికెట్ శిక్షణా శిబిరాలను నిర్వహించే శిక్షకుడు తెలిపారు. అలాగే బాస్కెట్‌బాల్, ఫుట్‌బాట్ శిక్షకుడు ఈ వేసవి 400 మంది విద్యార్థులు తాము నిర్వహించే శిబిరాలకు వస్తున్నారని తెలిపారు.

క్రీడలతో శారీరక, మానసిక ధృఢత్వం

క్రీడలతో శారీరకంగా, మానసికంగా ధృఢత్వం సాధిస్తారు. చదువుతో క్రీడలతో ఎలాంటి ఆటంకం కలుగదు. తమ దగ్గరికి శిక్షణకు వచ్చే చాలా మంది క్రీడలతో పాటు చదువులో కూడా ప్రతిభ చూపుతున్నారు. ఈ మధ్య కాలంలో పిల్లలకు సెల్‌ఫోన్‌లపై మోజు బాగా పెరిగింది. నర్సరీ చదివే విద్యార్థి నుంచి 50 ఏండ్ల వృద్ధులకు వరకు సెల్‌ఫోన్‌లకు బానిసలుగా మారుతున్నారు. సెల్‌ఫోన్‌లకు బానిసలు అయ్యే వారిని క్రీడల వైపు మళ్లించాలి. తద్వారా ఆ వ్యసనం నుంచి బయట పడటమే కాదు శారీరకంగా ఫిట్‌నెస్ సాధించే అవకాశం ఉంటుంది. వేసవిలో శిక్షణ వచ్చే విద్యార్థులకు సంఖ్య చాలా పెరిగింది. వేసవికే పరిమితం చేయకుండా శిక్షణను కొనసాగించాలి. క్రీడల్లో ప్రతిభ చూపిస్తే విద్యా, ఉద్యోగ పరంగా కూడా అవకాశాలు మెరుగవుతాయి.

-రాహుల్, బాస్కెట్‌బాల్ కోచ్, మేడ్చల్

కార్యకర్తలకు అండగా ఉంటా:ఎమ్మెల్యే

మధుసూదన్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, మే 14 : బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అండగా ఎల్లప్పుడు ఉంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రామంతాపూర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, ఉద్యమ నాయకుడు మధుసూదన్‌రెడ్డి కొంత కాలంగా అనారోగ్యానికి గురికావడంతో పార్టీ నాయకుడు గంధం నాగేశ్వర్‌రావు సమాచారం మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మధుసూదన్ రెడ్డిని మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరైన ఆరోగ్య సమస్యలు తలేతితే తన దృష్టికి తీసుకువస్తే మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకుడు మధుసూదన్‌రెడ్డికి వైద్య ఖర్చులు భరిస్తామని, ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఉపాధి కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

నేరేడ్‌మెట్, మే 14: నేరేడ్‌మెట్ డివిజన్ జేజెనగర్‌లోని సెట్విన్‌లో ఉపాధి కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సెట్విన్ ఇన్‌చార్జి. బి. చంద్రకళ పేర్కొన్నారు. మంగళవారం సెట్విన్ కేంద్రంలో ఇన్‌చార్జి బి.చంద్రకళ మాట్లాడుతూ సీసీ కెమెరా, ఎంఎస్ ఆఫీస్, డీటీపీ, సెల్‌ఫోన్ రిపేరింగ్, అకౌంటింగ్ ప్యాకేజీ, ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్, బ్యూటీషియన్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ పాస్, ఫెయిల్ అయిన విద్యార్థులు, గృహిణిలకు శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. ఈనెల ఆఖరివరకు తమ దరఖాస్తులను అందించాలన్నారు. వివరాలకు 9030358359 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు ఆహ్వానపత్రాలు అందజేస్తున్న సంక్షేమ సంఘాల ప్రతినిధులు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వినతుల వెల్లువ

కుత్బుల్లాపూర్, మే 14 : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మంగళవారం నియోజకవర్గానికి చెందిన పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు, పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు అందించారు. సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయా కాలనీల్లో జరిగే వివిధ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా హాజరుకావాలని కోరుతూ ఆహ్వానపత్రాలు అందించారు.

కార్మికులకు అండగా ఉంటాం..

బాధిత కార్మికుడికి జీతం డబ్బులను అందిస్తున్న కార్మిక నాయకుడు రవిసింగ్

కేపీహెచ్‌బీ కాలనీ, మే 14 : కార్మికులకు అండగా ఉండి సేవలందించేందుకు ఎల్లప్పుడు సిద్ధమని బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. నగరంలోని ఖాజాగూడలో జూబ్లీ రెడీమిక్స్ కంపెనీ యజమాని నారాయణ రెడ్డి దగ్గర షబ్బీర్ అనే కార్మికుడు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న షబ్బీర్‌ను ఆకస్మాత్తుగా పని నుంచి తొలగించడంతో పాటు అతనికి ఇవ్వాల్సిన రెండు నెలల జీతం డబ్బులను ఇవ్వలేదు. బాధిత కార్మికుడు యజమానిని జీతం డబ్బులు ఇవ్వాలని పలుమార్లు వేడుకున్నా ఫలితం లేకపోవడంతో కార్మిక సంఘం నాయకుడు రవిసింగ్‌ను ఆశ్రయించాడు. వెంటనే కంపెనీ యజమానితో చర్చలు జరిపి కార్మికుడికి రావాల్సిన రూ.40 వేల జీతం డబ్బులను ఇప్పించాడు. కార్యక్రమంలో సంఘం నాయకులు అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, కిరణ్ ఉన్నారు.

'పది'లో పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థుల విజయభేరి

బోడుప్పల్, మే14: 2023-2023 వార్షిక సంవత్సరానికి ప్రకటించిన సీబీఎస్సీ పదో తరగతి బోర్డు ఫలితాల్లో బోడుప్పల్ పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు.ఐశ్వర్య 97.6శాతం, మానసరెడ్డికి 97.2శాతం, అర్పిత్‌సింగ్ గడోడియా 97శాతంతో ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థుల కృషి, పట్టుదల స్కూల్ చైర్మన్ మల్కా కోమురయ్య, డైరెక్టర్ సుశీల్‌కుమార్, సీఈఓ యశస్వీ, ప్రిన్సిపాల్ తనూజ ఈ ఫలితాలు సాధించడంలో కీలక పాత్ర పోషించినట్లు మురళీకృష్ణ తెలిపారు.

కొంపల్లిలో భగీరథ మహర్షి జయంతి

మేడ్చల్ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో కొంపల్లిలో భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరై భగీరథ చిత్రపటానికి పూలదండలు వేసి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాదంశెట్టి కృష్ణసగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దబుద్దుల సత్తీశ్‌సగర, స్థానిక సంఘం అధ్యక్షులు శేఖర్, బగారు నర్సింహ, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జెమ్మి దేవేందర్ ఆయా పార్టీల నేతలు శివాజీ రాజు, మల్లారెడ్డి, ప్రశాంత్ గౌడ్, దేవేందర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్,మే14

సమస్యల పరిష్కారానికి కృషి

కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరిస్తున్న నిజాంపేట్ కార్పొరేషన్ 12వ డివిజన్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు

దుండిగల్,మే 14 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్ఎంసీ)కు చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి (కేఎస్ఆర్)ని పలువురు నేతలు మంగళవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 12వ డివిజన్‌కు చెందిన ముదునూరి కృష్ణంరాజు, నర్సింహ యాదవ్, జంపన శ్రీనివాస్, కోటేశ్వరమ్మ, ఇస్మాయిల్, శ్రీను, బాలరాజు, శ్రీనివాస్‌యాదవ్, గన్నవరపు రమేశ్, జాగారాపు శ్రీనివాస్ తదితరులు కేఎస్ఆర్‌ను కలిసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనుమరాలు ఐరాతో ఎమ్మెల్యే మాధవరం కాలక్షేపం

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో 40 రోజులపాటు బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం నిర్విరామంగా పనిచేసిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎన్నికల ఘట్టం ముగియడంతో మంగళవారం తన నివాసంలో కుటుంబ సభ్యులతో కాలక్షేపం చేశారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయ డం, సమావేశాలు నిర్వహిస్తూ...బిజీబీజీగా గడిపిన ఎమ్మెల్యే కృష్ణారావుకు ఇన్నాళ్లకు విరామం దొరికింది. మనుమరాలు ఐరాతో కలిసి ఆడుకుంటూ.. టీవీలో వార్తలు, క్రికెట్‌ను చూస్తూ సరదాగా గడిపాడు. –కేపీహెచ్‌బీ కాలనీ

మహిళ అదృశ్యం

సాయవ్వ

మియాపూర్, మే 14: కూలీ పనులకు వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన మియాపూర్ ఠాణా పరిధిలో చోటుచేసుకున్నది. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ మక్తకు చెందిన పోచయ్య సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తుండగా.. ఆయన భార్య సాయవ్వ(50) కూలీ పనులు చేస్తున్నది. రోజువారీ కూలీ పనుల నిమిత్తం 7వ తేదీన సాయవ్వ మియాపూర్ అడ్డాకు వెళ్లింది. సాయంత్రం అయినా తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో మియాపూర్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 14 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో మంగళవారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) క్రింది విధంగా ఉన్నాయి. టమాట 23, వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి 35, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజి 18, ఫ్రెంచ్ బీన్స్ 85, క్యారెట్ 35, కాలీఫ్లవర్ 18, దొండ 28, చిక్కుడు 65, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 23, క్యాప్సికం 45, ఆలుగడ్డ 28, కీరా 18, దోసకాయ 15, సొరకాయ11, పొట్లకాయ (1) 15, కందగడ్డ 70, ఉల్లిపొరక 65, ఉల్లిగడ్డ 22, మామిడికాయ(1) 10 నుంచి 15, అరటికాయ(1) 7 నుంచి 8, చామగడ్డ 40, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 23, గుమ్మడికాయ 35, నిమ్మకాయలు(12) 65 నుంచి 75, మునగకాయ(1) 4 నుంచి 5, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 180, వెల్లుల్లి 240, చింతపండు 120, పండుమిర్చి 80 గా ఉన్నాయి.

యూజీడీతో మురుగు సమస్య పరిష్కారం

యూజీడీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

మియాపూర్, మే 14: యూజీడీ నిర్మాణంతో మురుగు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కార చర్యలు చేపడుతున్నట్లు హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. పాత లైన్ల మార్పు కొత్త వాటి నిర్మాణంతో విస్తృత పరుస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ శాతవాహన నగర్‌లో చేపడుతున్న యూజీడీ పైప్‌లైన్ పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని సింహభాగం కాలనీల్లో యూజీడీ నిర్మాణాలను పూర్తి చేసి సీసీ రోడ్డులను నిర్మించి అందుబాటులోకి తెచ్చామన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పోతుల రాజేందర్, కాలనీవాసులు యాదిరెడ్డి, రామకోటేశ్వర్‌రావు, కృష్ణమూర్తి, అందె నర్సింహ, మదన్, సీతారాముడు, వెంకట్రామిరెడ్డి, రామేశ్వర్, బాబురావు, బసవలింగయ్య, ప్రకాశ్, బసవరాజు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని డయాగ్నస్టిక్ సెంటర్లపై చర్యలు


ఉప్పల్‌లోనా ఓ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు నోటీసును జారీ చేస్తున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి

చర్లపల్లి, మే 14: నిబంధనలు పాటించిన డయాగ్నోస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకుంటున్నామని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ పరిధిలో కీసర డివిజన్ ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ నారాయణరావు, ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సౌందర్యలత, శ్రీనివాస్‌తో కలిసి ఉప్పల్‌లోని వాసవి డయాగ్నోస్టిక్, శోభసాయి డయాగ్నోస్టిక్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించి వైద్యులు సంతకం చేయనిని నివేదికలు, రిజిస్టార్లలను పరిశీలించి అల్ట్రాసౌండ్ మిషన్‌లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా డయాగ్నోస్టిక్ సెంటర్లపై తనిఖీలు నిర్వహించి గర్భనిర్ధారిత స్కాన్లకు సంబంధించి నివేదికలు లేనిచో తగు చర్యలు తీసుకుంటామని, డయాగ్నోస్టిక్ టిక్నిక్స్ యాక్ట్ 1994ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే అభినందనలు

మియాపూర్, మే 14: ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకున్న నియోజకవర్గ ఓటర్లతో పార్టీ శ్రేణులకు, బీఆర్ఎస్ అభిమానులకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన స్వల్ప కాలంలోనే పార్లమెంటు ఎన్నికలు వచ్చినప్పటికీ తనకు అఖండ మెజార్టీ అందించడమే కాకుండా.. బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాసాని గెలుపుకోసం నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు తామే అభ్యర్థిలా భావించి అలుపెరగకుండా శ్రమించారని అభినందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మంగళవారం ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. కార్యకర్తలే ఎప్పటికయినా పార్టీకి బలమని, బలగమని గులాబీ సైనికులు ఈ ఎన్నికల ద్వారా మరోసారి నిరూపించారని ఈ సందర్భంగా నియోజకవర్గ, డివిజన్, కాలనీ, బూత్ స్థాయి నేతలు, మహిళా కార్యకర్తలకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్ముందు ఎన్నికలలోనూ ఇదే స్ఫూర్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా శిక్షణ

దుండిగల్,మే 14 : విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు భవిష్యత్‌లో ఏ రంగంలోనైనా రాణించడానికి చదువుతోపాటు అవసరమైన వ్యక్తిత్వ వికాసం, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో తగిన శిక్షణ ఇస్తున్నామని విజ్ఞాన్ విద్యా సంస్థల వైస్ చైర్‌పర్సన్ రాణి రుద్రమదేవి అన్నారు. సోమవారం సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాలు వెల్లడించిన నేపథ్యంలో మంగళవారం నిజాంపేట్‌లోని విజ్ఞాన్ స్కూల్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఆమె అభినందించారు. తమ పాఠశాలకు చెందిన పి.వైష్ణవి 500మార్కులకు 496 సాధించడం సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా కె.సాయితేజో అరుణిమ (496), ప్రణవ్‌రామ్ మనోహర్(493), సోనీ సార్థక్(491), జి.హార్థిక(490) మార్కులతో తమ ప్రతిభను చాటారన్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరు 95శాతానికి పైగా మార్కులు సాధించగా.. 380 మంది విద్యార్థులు 80శాతం ఆ పైగా మార్కులు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ఇంతటి విజయాలను అందుకున్న విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు.

భగీరథ మహర్షికి ఘన నివాళి

మియాపూర్, మే 14: ఒంటి కాలిపై తపస్సు చేసి సమస్త జీవకోటికి ప్రాణాధారమైన గంగను భువికి తీసుకువచ్చిన భగీరథ మహర్షి యావత్ జాతికి ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. జగిద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతిని మంగళవారం నిర్వహించారు. కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావుతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మల్కాజిగిరి, మే 14: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం.. రిసాలాబజార్ కెనారా బ్యాంక్ దగ్గర గుర్తు తెలియని వ్యక్తి(55) రోడ్డు పక్కన మృతి చెందినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వ్యక్తికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE-CUM X AMM; MEDCHAL-MALKAJGIRI DISTRICT; AT : ATVELLI
O.S.No. 256 of 2022

Between:
Uppalanchi Kishan and 4 others ...Plaintiffs
AND
Kotturu Nageshwar Rao and another ...Defendants

To
Kotturu Nageshwar Rao, S/o. Mallikarjun Rao, Age: 50 years, Occ: Govt. Employee, R/o. H.No. 1-113/B, Raghavendra Nagar, Medchal Village and Mandal, Medchal-Malkajgiri District, Telangana.

Please take notice that the above O.S. is filed against you for declaration to declare the plaintiffs as absolute owners, possessor and title holders of suit schedule property, to declare the illegally registered sale deed No. 7578/2021, Dt. 28-04-2021 of SRO Medchal, as null and void, not binding on the plaintiffs. The court has directed to issue notice to you by way of Publication. You are hereby directed to appear before court on 04-06-2024 at 10.30 A.M. personally or through your counsel before the above court. Otherwise the matter will be heard and decided in your absence.

(By order of the court)
B. NARESH KUMAR, Advocates
Office: H.No. 4-54-414, Maqdum Nagar, Jagadgirigutta, Quthbullapur, Medchal-Malkajgiri Dist., Telangana State, **Mobile No. 9177780354.**